క్లుప్తంగా

క్రీడా పరికరాల పంపిణీ



క్రీడా పరికరాలు అందజేస్తున్న ఎంఈఓ-2 లావణ్య

రణస్థలం: విద్యార్థులకు క్రీడల్లో ప్రోత్సాహం అందించేందుకు ప్రభుత్వ క్రీడా పరికరాలు అందించిందని ఎంఈఓ–2 బి.లావణ్య తెలిపారు. మండల కేంద్రంలోని జే.ఆర్.పురం హైస్కూల్లో నిల్వ ఉంచిన క్రీడా పరికరాలను సోమవారం అన్నీ పాఠశాలలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ–2 మాట్లాడుతూ 81 ప్రాథమిక పాఠశాలలు, 10 ప్రాథమికోన్నత పాఠశాలలు, 15 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మూడు కళాశాలలకు క్రీడా పరికరాలు అందజేయడం జరిగిందన్నారు. ఎంఐసీ కోఆర్డినేటర్ విజయ్, సీఆర్పీలు పాపినాయుడు, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

రైతులను ఆదుకోవాలని వినతి



కలెక్టరేట్ స్పందనలో విన్నవిస్తున్న ఎచ్చెర్ల మండల రైతులు

ఎచ్చెర్ల క్యాంపస్: మండలంలోని కొత్తపేట, ముద్దాడ, పొన్నాడ ప్రాంతాలకు చెందిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో సోమవారం పలువురు రైతులు విన్నవించారు. వర్షాలు అనుకూలించక, నారాయణపురం కుడి కాలువ ద్వారా నీరు అందక వరి పంట కోల్పోయమన్నారు. చివరి దశలో ఉన్న పంటలకు సాగునీరు అందక ఎండిపోయాయన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి పంట నష్టాన్ని అధ్యయనం చేయాలని కోరారు. రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

వైఎస్సార్ బీమా తక్షణసాయం అందజేత



తక్షణసాయం అందజేస్తున్న సాయికుమార్

రణస్థలం: మండలంలోని రణస్థలం గ్రామానికి చెందిన చోడిశెట్టి గోవిందరాజులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతిని కుటుంబానికి వైఎస్సార్ బీమా పథకం కింద తక్షణ సహాయంగా రూ.పది వేలను మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ సోమవారం అందజేశారు. జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, మండల పరిషత్ ఏఓ వి.ధనుంజయరావు, మాజీ సర్పంచ్ పిన్నింటి లక్ష్మణనాయుడు, కృష్ణాపురం సర్పంచ్ కంబపు రామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ ఉన్నారు.

విద్యార్థులకు దేశభక్తి గీతాలాపన పోటీలు



సర్టిఫికెట్లతో విద్యార్థులు

శ్రీకాకుళం అర్బన్: బలగ హడ్కో కాలనీలోని శాఖ గ్రంథాలయంలో బాలల దినోత్సవం సందర్భంగా మూడు నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు సోమవారం దేశభక్తి గీతాలాపన పోటీలను నిర్వహించారు. లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ వారి సౌజన్యంతో పోటీలు జరిగాయి. కార్యక్రమంలో పాల్గొన్న క్లబ్ సెంట్రల్ అధ్యక్షుడు పొన్నాడ రవికుమార్ మాట్లాడుతూ.. బాలలు చదువు ఒక్కటే కాకుండా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనటం వలన వినోదంతో పాటు విజ్ఞానం లభిస్తోందన్నారు. కార్యక్రమంలో 40 మంది విద్యార్థులు దేశభక్తి గీతాలను ఆలపించారు. అందరికీ సర్టిఫికెట్లతో పాటు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి పి.ఉగ్రసేన, బాల కథా నిలయం వ్యవస్థాపకుడు బి.ఉమామహేశ్వరరావు, తెలుగు ఉపాధ్యాయులు చాడ శ్రీనివాస్, లయన్స్ క్లబ్ సెక్రటరీ టెక్కం గోపి, బ్లడ్ బ్యాంక్ మేనేజర్ సునీల్, చిత్రకారుడు ఈశ్వరరావు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి

ఎచ్చెర్ల క్యాంపస్: స్వయం సహాయ సంఘాల మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలని ఎచ్చెర్ల వెలుగు పథకం ఏపీఎం రామ్మూర్తి అన్నారు. ఎచ్చెర్ల వెలుగు కార్యాలయంలో సోమవారం మండల మహిళా సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వయం సహాయ సంఘాలు మరింత బలోపేతం కావాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మహిళలకు చేరాలన్నారు.వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ సున్నా వడ్డీ వంటి పథకాలు అర్హత గల మహిళలకు చేరుతున్నాయన్నారు. గ్రామైక్య సంఘాల బలోపేతంతో మహిళా సమాఖ్య బలపడుతుందన్నారు. మహిళలు వ్యాపారాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రభుత్వం సైతం మహిళలను వ్యాపార రంగంలో ప్రోత్సహిస్తుందన్నారు. పాడి పరిశ్రమకు సైతం మహిళలు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

సంక్షేమానికి ప్రజా సంకల్పయాత్రే పునాది



రణస్థలం: జే.ఆర్.పురంలో కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచి పెడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

రణస్థలం: ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాలకు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సమయంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్పయాత్రే పునాద అని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ప్రజా సంకల్ప యాత్ర చేపట్టి ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని జే.ఆర్.పురం పాత పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, పార్టీ మండల అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, మహిళా అధ్యక్షురాలు గురాన మానస, మండల నాయకులు లంకలపల్లి ప్రసాద్, చిల్ల వెంకటరెడ్డి, మైలపల్లి కామరాజు, రెడ్డి విశ్వేశ్వరరావు, మహంతి చినరామినాయుడు, గొర్లె అప్పలనర్సునాయుడు, తిరుపతినాయుడు, అప్పలనాయుడు, జే.ఆర్.పురం సర్పంచ్ బవిరి రమణ, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

జి.సిగడాంలో..

జి.సిగడాం: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన పాదయాత్ర ఆరేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రంలోని సర్వేశ్వరపురం వద్ద వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం నివాళులర్పించారు. మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యులు కాయల రమణ, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటిసాయి, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, సర్పంచ్‌లు చందక సతీష్, కుమరాపు శ్రీనివాసరావు, పెద్ది శ్రీనివాసరావు, ఆదిత్యవర్మరాజు, సూర్యనారాయణ ఉన్నారు.

ఎచ్చెర్ల మండలంలో..

ఎచ్చెర్ల క్యాంపస్: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర చేపట్టి ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా ఎచ్చెర్ల మండలం కుశాలపురం బైపాస్ కూడలిలో సోమవారం దివంగత ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ఎంపీపీ మొదలవలస చిరంజీవి, వైఎస్సార్‌సీపీ నాయకులు నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముద్దాడ శంకర్, ఎస్ఎంపురం పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, మండల పరిషత్ విప్ బగ్గు రాజారావు, జేసీఎస్ కన్వీనర్ మూగి శ్రీరాములు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నక్క కృష్ణమూర్తి, మండల యువజన విభాగం అధ్యక్షుడు కొత్తకోట సూర్యారావు, డీసీఎంఎస్ మాజీ అధ్యక్షుడు బోర సాయిరామ్‌రెడ్డి పాల్గొన్నారు.



ఎచ్చెర్ల క్యాంపస్: కుశాలపురం బైపాస్ కూడలిలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ చిరంజీవి



జి.సిగడాం: కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సీఎం జగన్ పాలన దేశానికే తలమానికం



లబ్ధిదారులకు బుక్‌లెట్‌ను అందజేస్తున్న రామ్‌మనోహర్‌నాయుడు

- వైఎస్సార్‌సీపీ నాయకుడు రామ్‌మనోహర్‌నాయుడు

శ్రీకాకుళం (పీఎస్‌కాలనీ): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన దేశానికే తలమానికంగా ఉందని వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని 17వ డివిజన్ గొంటివీధి సచివాలయం పరిధిలో 147వ రోజు 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా, వలంటీర్లు, సచివాలయం సిబ్బంది పనితీరు ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల వర్తింపు కోసం ఎవరైనా లంచాలు అడుగుతున్నారా అని అడిగారు. అవినీతికి బ్రాండ్ అంబాసిడర్లు టీడీపీ నేతలు ఎప్పుడో వెళ్లిపోయారని వ్యాఖ్యానించారు. ప్రజా సంక్షేమం కోసం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పాటుపడుతోందన్నారు. లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బ్రోచర్లను అందజేశారు. ఈ ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గత ప్రభుత్వానికి..ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ఉన్న తేడాను గమనించాలని స్థానికులను కోరారు.

కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ చల్ల ఓబులేసు, కళింగవైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి, వైఎస్సార్‌సీపీ నగర 25వ డివిజన్ అధ్యక్షుడు చౌదరి సతీష్, నాయకులు ఎం.ఎ.రఫీ, ఎన్ని ధనుంజయరావు, చల్ల అలివేలు, పి.సుగుణారెడ్డి, పీస శ్రీహరి, ఎండ రమేష్, రుప్ప శేషగిరి, పాపారావుస్వామి, గుడ్ల మల్లేశ్వరరావు, కర్రి రంగాజీదేవ్, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి

శ్రీకాకుళం పాతబస్టాండ్: శ్రీకాకుళంలో ఉన్న పలు సంక్షేమ వసతి గృహాల్లో దోమలతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు అన్నారు. దోమల నివారణకు నెట్‌లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్‌ను సోమవారం కలిసి విజ్ఞప్తి చేశారు. బీసీ–1 హాస్టల్ పక్కన కిచెన్‌కు దగ్గరగా డ్రైనేజీ ఉండడంతో ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశం ఉందని, డ్రైనేజీని మూసివేయాలని, నిత్యావసర వస్తువుల ధరలకు తగ్గట్టుగా మెస్ చార్జీలు పెంచాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్‌ను కలిసిన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ రాజు తదితరులు ఉన్నారు.

ఉత్సాహంగా బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు



అండర్-14 విభాగంలో విజేతగా నిలిచిన శ్రీకాకుళం జట్టు

- విజేతలకు షీల్డ్, ప్రోత్సాహక నగదు అందజేత

ఆత్మకూరు: రాష్ట్రస్థాయి 67వ ఎస్‌జీఎఫ్ బాలికల బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు సోమవారం ముగిశాయి. గత మూడు రోజులుగా రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లాలకు చెందిన అండర్–14, 17, 19 బాలికల జట్లు ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరిగిన ఈ పోటీల్లో పాల్గొన్నాయి. అండర్–14 విభాగంలో శ్రీకాకుళం జిల్లా జట్టు తూర్పుగోదావరి జిల్లా జట్టుపై విజయం సాధించింది. అండర్–17 విభాగంలో గుంటూరు జిల్లా జట్టు తూర్పుగోదావరి జిల్లా జట్టుపై విజయం సాధించింది. అండర్–19 విభాగంలో విశాఖపట్నం జిల్లా బాలికల జట్టు శ్రీకాకుళం జిల్లా జట్టుపై ఘన విజయం సాధించింది. విజేతగా నిలిచిన మూడు జట్లకు రూ.70 వేల చొప్పున, రన్నర్లుగా నిలిచిన మూడు జట్లకు రూ.30 వేల చొప్పున ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి నగదు బహుమతులు అందజేశారు. అలాగే జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం అనంతలక్ష్మి, పీడీలు తిరుపతయ్య, సిరిమామిళ్ల వెంకటేశ్వర్లు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆసరా బ్రోచర్ ఆవిష్కరణ



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం అర్బన్: వినియోగదారుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్న ఆసరా సంస్థ ఈ నెల 24న ఢిల్లీలో సదస్సు నిర్వహించనుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జి డాక్టర్ గంజి ఎజ్రా తెలిపారు. ఇందులో భాగంగా శ్రీకాకుళంలోని ఆర్ట్స్ కళాశాల ఆవరణలో సోమవారం ఆసరా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జి డాక్టర్ గంజి ఎజ్రా, వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు జి.ఇందిరాప్రసాద్, ఎస్.జోగినాయుడు, ఆర్.వి.ప్రసాద్, బి.దేవీప్రసాద్‌ల ఆధ్వర్యంలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వినియోగదారుల హక్కుల కోసం నిరంతరం పాటుపడుతున్న ఆసరా సంస్థ దేశవ్యాప్తంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తూ అండగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు గొర్లె వాసుదేవరావు, ఎం.మల్లిబాబు, జి.ఆనందరావు, గేదెల లక్ష్మిమ, ఎం.మోహన్, గుడ్ల జగ్గారావు, బొడ్డేపల్లి ప్రసాదరావు, నల్లబాటి కృష్ణమూర్తి, జిమ్ సూర్యారావు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రులు



సమావేశంలో పాల్గొన్న అధికారులు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు

జి.సిగడాం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయంలో ప్రభుత్వ ఆస్పత్రులను కార్పొరేట్‌కు తీర్చుదిద్దుతున్నారని, రోగులకు సకాలంలో వైద్య సేవలు అందుతున్నాయని జి.సిగడాం ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్‌పర్సన్ మీసాల సత్యవతి అన్నారు. సోమవారం స్థానిక 24 గంటల ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రోగులకు అత్యవసరమైన మందులు, సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. నాడు–నేడు ద్వారా అవసరమైన పనులను శరవేగంగా చేపట్టాలన్నారు. ఆస్పత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని వైద్యాధికారులు పొన్నాడ హరితాశ్రీ, బుడుమూరు యశ్వంత్ అన్నారు. మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, ఎంపీడీఓ నిర్మల, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ముద్దాడ ఈశ్వరమ్మ, పున్నాన సోనియా తదితరులు పాల్గొన్నారు.

11న జిల్లా బాక్సింగ్ క్రీడాకారుల ఎంపిక పోటీలు



బాక్సింగ్ సాధనలో క్రీడాకారులు

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లాస్థాయి సీనియర్స్ బాక్సింగ్ క్రీడాకారుల ఎంపిక పోటీలు ఈనెల 11వ తేదీన జరగనున్నట్లు జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి బీఏ లక్ష్మణ్‌దేవ్ తెలిపారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని కోడి రామ్మూర్తి స్టేడియం ప్రాంగణంలో ఆ రోజు ఉదయం 8 గంటల నుంచి ఎంపికల ప్రక్రియ జరగనున్నట్లు చెప్పారు. 46 కేజీల నుంచి 92+ కేజీల వరకు మొత్తం 13 విభాగాల్లో పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 1983 జనవరి ఒకటి నుంచి 2004 డిసెంబర్ 31వ తేదీ మధ్యలో జన్మించిన వారు ఎంపిక పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు.

విశాఖలో రాష్ట్రస్థాయి పోటీలు..

ఇక్కడ రాణించిన క్రీడాకారులను ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకు విశాఖపట్నంలో జరగనున్న ఏపీ సీనియర్స్ రాష్ట్రస్థాయి బాక్సింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపిక చేయనున్నట్లు వెల్లడించారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఆధార్‌కార్డు, పాస్‌ఫొటోలతో హాజరు కావాలని లక్ష్మణ్‌దేవ్ కోరారు. మరిన్ని వివరాలకు బాక్సింగ్ కోచ్ ఉమామహేశ్వరరావు (సెల్: 96189 05735)ని, అసిస్టెంట్ బాక్సింగ్ కోచ్ రాజీవ్ (సెల్: 89774 96979)ని సంప్రదించాలని సూచించారు. ఇదిలా ఉండగా ఈ పోటీల కోసం క్రీడాకారులు కొద్దిరోజులుగా ముమ్మరంగా సాధన చేస్తున్నారు.

ఉత్సాహంగా అర్బన్ గ్రిగ్స్ పోటీలు



హాజరైన క్రీడాకారులు



మాట్లాడుతున్న ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సాంబమూర్తి

శ్రీకాకుళం న్యూకాలనీ: గ్రిగ్స్ పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. శ్రీకాకుళం అర్బన్ పరిధిలోని పాఠశాలల బాలబాలికలు పోటీలు కన్నులపండువలా జరిగాయి. శ్రీకాకుళం నగరంలోని కోడిరామ్మూర్తి స్టేడియం వేదికగా వివిధ క్రీడాంశాల్లో సోమవారం జరిగిన పోటీల్లో క్రీడాకారులు రెట్టించిన ఉత్సాహంతో పాల్గొన్నారు. అంతకుముందు ఈ ఎంపికలను బలగ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ హెచ్‌ఎం మురళీకృష్ణతో కలిసి ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సాంబమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడాకారులు గుర్తింపబడేది పాఠశాల క్రీడల్లోనేనని గుర్తుచేశారు. గెలుపోటములతో సంబంధం లేకుండా క్రమశిక్షణ కలిగి క్రీడాస్ఫూర్తిని కనబర్చాలన్నారు. కార్యక్రమంలో ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా సలహాదారు పి.సుందరరావు, గ్రిగ్స్ సెక్రటరీ కె.మాధవరావు, ఎం.వాసుదేవాచారి, పురుషోత్తం, పాత్రో, డీఎస్ఏ అధికారులు, పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

స్పందనలో పులిహోర పొట్లాల పంపిణీ



పులిహోర పొట్లాలు పంపిణీ చేస్తున్న సత్యసాయి సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: జిల్లా పరిషత్‌లో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో భాగంగా వచ్చిన వారికి హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన సత్యసాయి మందిరం ఆధ్వర్యంలో 200 మందికి పులిహోర పొట్లాలు పంపిణీ చేశారు. మందిరం కన్వీనర్ బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం చేపట్టారు.

ఇద్దరు ఎంఈవోలను సమానంగా చూడాలి

శ్రీకాకుళం న్యూకాలనీ: నూతనంగా నియమించిన ఎంఈవో–2లకు ఎంఈవో–1లతో సమానంగా అధికారాలు, విధులు కేటాయించాలని ఏపీ హెచ్‌ఎంల సంఘం రాష్ట్ర ప్రతినిధి, ఎంఈవో–2(నరసన్నపేట) పేడాడ దాలినాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తాజాగా పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులు వెలువరించిన అధికార–విధుల విభజనలో ఎంఈవోలను కేవలం కార్యాలయ పనులు, పథకాలకే పరిమితం చేయడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఈవో–2లకు బోధన, అభ్యసనలపై పరిశీలన, తనిఖీలు, పాఠశాల విద్య అభివృద్ధిలో భాగస్వామ్యం చేయకుండా కేవలం పథకాల పర్యవేక్షణ బాధ్యతలు మాత్రమే అప్పగించడం తగదన్నారు.

ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర కార్యదర్శిగా బోనెల



శ్రీకాకుళం న్యూకాలనీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘ ప్రధాన కార్యదర్శిగా శ్రీకాకుళం జిల్లాకు చెందిన బోనెల రమేష్ ఎన్నికయ్యారు. విశాఖపట్నంలో ఆదివారం జరిగిన రాష్ట్ర నూతన కార్యవర్గ ఎన్నికల్లో ఆ సంఘ జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శిగా విస్తృతంగా సేవలు అందిస్తున్న బోనెల రమేష్‌ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ సంఘ రాష్ట్ర కార్యవర్గంలో జిల్లాకు చెందిన పలువురు ఉపాధ్యాయులకు చోటు లభించింది. ఈ సందర్భంగా జిల్లాశాఖ ప్రతినిధులు, కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

అన్నదాత ఆందోళన



జొన్నవలస వద్ద పొలంలో ఉన్న వరి ఓవులు

ఆమదాలవలస రూరల్: మండలంలో సోమవారం మబ్బులు వచ్చి కొన్ని గ్రామాల్లో వర్షం జల్లులు కురిశాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం వల్ల అన్నదాతలు కలవరపడుతున్నారు. వర్షాలు అధికంగా కురిస్తే చేతికి అంది వచ్చే పంట నీటపాలవుతుందని ఆందోళన చెందుతున్నారు. చాలా గ్రామాల్లో కోతలు కోసి పంట పనలపై ఉండగా, మరికొన్ని గ్రామాల్లో వరి కుప్పలు పెట్టి ఉండటంతో ఏం చేయాలో తెలియక కంగారు పడుతున్నారు. ఆమదాలవలస నియోజకవర్గంలో ఆమదాలవలస మండలం, పట్టణం, సరుబుజ్జిలి, పొందూరు, బూర్జ మండలాల్లో 24,574 హెక్టార్లల్లో వరి పంట సాగుచేశారు. ఎకరానికి ఈ ఏడాది 30 నుంచి 35 బస్తాలు వరకు దిగుబడి వస్తుందని అంచనా వేశారు. వర్షాలు అధికంగా కురిస్తే తిండి గింజలు కూడా దక్కవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



రామచంద్రాపురంలో కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట

ఆకట్టుకున్న శ్రీనివాస కల్యాణం



శ్రీనివాసుని కల్యాణంలోని ఓ ఘట్టం

అరసవల్లి: ఆదిత్యుని సన్నిధిలోని వైజయంతి ఉత్సవ వేదికలో శ్రీనివాసుడు పద్మావతి, అలివేలు మంగమ్మలతో సందడి చేశారు. సోమవారం సాయంత్రం స్థానిక ఇంద్రపుష్కరిణి ఆవరణలో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సురభి థియేటర్స్, శ్రీవినాయక నాట్యమండలి, తిరుమల తిరుపతి దేవస్థానాలు, హిందూ ధర్మ పరిషత్‌ల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ పౌరాణిక పాత్రల నాటకం అద్భుతంగా అలరించింది. శ్రీనివాసుడి ఆహార్యం, నటనతో పాటు విద్యుత్ లైటింగ్ సెట్టింగులు ఆకట్టుకున్నాయి.

కార్యక్రమంలో ఆలయ ఈవో వి.హరిసూర్యప్రకాష్, ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ, పాలకమండలి సభ్యుడు ఎన్.కోటేశ్వర చౌదరి, సూపరింటెండెంట్ కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.